మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ
చిత్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులు

గ్రామసభలకు హాజరవ్వాలి

- ప్రభుత్వ నిధులపై ప్రజలకు చెప్పేందుకు చక్కటి అవకాశం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 16: ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా నిర్వహించే నాలుగైదు గ్రామసభల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటే అవగాహన వస్తుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా వైద్యారోగ్యశాఖ మంత్రి హాజరై మాట్లాడారు. గ్రామసభల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటే క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి విన్నవించే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాలవారీగా లబ్ధిదారులు, ఎన్ని నిధులు మంజూరయ్యాయనే అంశాలు గణాంకాలతో కూడిన సమాచారం ఎమ్మెల్యేలకు అధికారులు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభించనున్న పథకాల అమలులో భాగంగా నిర్వహించే గ్రామసభల్లో ఎమ్మెల్యేలు, ఇందిరమ్మ కమిటీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. 5 రోజుల కార్యక్రమ సమాచారం నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలకు అందజేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో జరిగే రెండు, మూడు గ్రామసభలకు తాను, సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొంటామన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఉన్న వారికి పథకాల వర్తింపుపై క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. జిల్లాల వారీగా గ్రామసభల నిర్వహణ, అధికార బృందాలకు ఏర్పాట్లు, కార్యాచరణకు సంబంధించిన వివరాలను ఆయా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు వివరించారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు ఆత్మీయ భరోసా పథకంపై ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి జూరాలకు 5టీఎంసీల నీటిని వదిలేలా చూడాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని కోరారు. సమావేశంలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ రవినాయక్, ఎమ్మెల్యేలు విజయుడు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కూచుకుళ్ల రాజేశ్, మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్లు విజయేందిరబోయి, బదావత్ సంతోష్, సంతోష్, ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు, జిల్లా, మండల ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

కనిమెట్టలో బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

కొత్తకోట, జనవరి 16 : మండలంలోని కనిమెట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య తండ్రి ముంత కొండన్న అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం అక్కడికి చేరుకొని బాధితుడిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. వైద్యానికి తన వంతు సాయం ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మానిక మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలసదన్‌ను తనిఖీ చేసిన కమిషన్ సభ్యురాలు

బాలసదన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న కమిషన్ సభ్యురాలు అపర్ణా గిరిధర్‌రావు

వనపర్తి టౌన్, జనవరి 16 : జిల్లా కేంద్రంలోని బాలసదన్‌ను తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణాగిరి ధీర్‌రావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ బాలసదన్‌లో అందిస్తున్న సేవలు, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, పిల్లల కోసం తీసుకునే నిర్ణయాలను తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు వన జకుమారి, విష్ణు, విజ య్‌కుమార్, అరుంధతి, డీసీపీవో రాంబాబు, యా దమ్మ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పథంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

వడ్డేపల్లి, జనవరి 16 : వడ్డేపల్లి రైతు వేదికలో గురువారం రైతు ఉత్పత్తిదారుల క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఐదు రైతు సంస్థల నుంచి చైర్‌పర్సన్లు, డైరెక్టర్లు, సంస్థ సిబ్బంది, సీఎస్ఏ ప్రతినిధులు పాల్గొన్నారు. సెంట్రల్ సెక్టార్ స్కీంలో భాగంగా గద్వాల జిల్లాలో 2022సంవత్సరంలో వడ్డేపల్లి, రాజోళి, అయిజ, ఇటిక్యాల, గట్టు మండలాల్లో ఐదు రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటు చేయగా 3వేల మంది రైతులు సభ్యత్వం తీసుకున్నారు. ఈ సభ్యత్వం ద్వారా రూ.30ల క్షల వాటా ధనం ఏర్పడింది. సభ్యత్వం పొందిన రైతులకు ఫర్టి లైజర్స్, బ్యాటరీ పంపులు, పరదాలు, సోలార్ లైట్లు, కలుపుతీసే యంత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రైతు సంఘ చైర్మన్ దేవేంద్ర, రాజోళి వెంకటేశ్వర్లు, ఇటిక్యాల యుగం ధీర్ రెడ్డి, డైరెక్టర్లు సుధాకర్ గౌడ్, లక్ష్మీకాంత రెడ్డి, తిమ్మప్ప, సీఎస్ఏ ప్రతినిధులు రమేశ్, వీర బాబు పాల్గొన్నారు.

గౌరవనీయ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు - షాద్‌నగర్
I.A.No. 3 of 2025
OS No. 65 of 2024
Between:
కె. కిరణ్ కుమార్ ... వాది
మరియు
కె. క్రిష్ణ తండ్రి లేట్ రమణ, వయస్సు 40 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారము, ఇంటి నం. 10-30, సాయినగర్ కాలనీ, వనపర్తి టౌన్ మరియు జిల్లా
.... ప్రతివాది
పై చూపించిన దావాలోని ప్రతివాది పైన గౌరవనీయ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో "Specific Performance" దావా వేసినారు. హాజరు నిమిత్తమై పెండింగ్‌లో వున్నది. ఎన్నిసార్లు కోర్టు నుండి నోటీసులు పంపిన హాజరు కావడం లేదు. కావున హాజరు గురించి 04.02.2025న వాయిదా వేసినారు. ఆరోజున రాగలరు ఆరోజు కోర్టుకు రాని ఎడల మీకు గైర్హాజరుగా పరిగణింపబడుతుంది.
''కోర్టు వారి ఆదేశాను సారంగా''
ఇట్లు: ఎన్. వేణుగోపాల్ రావు, న్యాయవాది,
క్రిష్టియన్ కాలనీ, షాద్‌నగర్
సెల్: 9652083666

ఆర్డీఎస్ ఆనకట్టకు కొనసాగుతున్న వరద

ఆర్డీఎస్ ఆనకట్టలో ప్రస్తుత నీటిమట్టం

- 8.5అడుగుల నీటి నిల్వ
- ప్రధానకాల్వకు 575 క్యూసెక్కులు విడుదల

అయిజ, జనవరి 16 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు వరద కొనసాగుతున్నది. తుంగభద్ర డ్యాం నుంచి నీటి విడుదల కొనసాగుతుండటంతో ఇన్‌ఫ్లో 3,291 ఆనకట్టకు చేరుతున్నది. గురువారం ఆర్డీఎస్‌కు 859 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉన్నది. ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 575 క్యూసెక్కులు విడుదల చేస్తుండగా, ఆర్డీఎస్ స్లూయిస్ గుండా దిగువకు 276క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండగా, ఆనకట్టపై 2,440 క్యూసెక్కులు దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి చేరుతున్నది. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.5అడుగుల మేర నీటి నిల్వ ఉన్నట్లు ఆర్డీఎస్ ఈఈ విజ య్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వరకు ఆర్డీఎస్ ఆనకట్టకు ఆర్డీఎస్ నీటి వాటాలోని 1.04 టీఎంసీల నీటి విడుదల ముగుస్తుందని, ఉన్నతాధికారుల సూచన మేరకు మూడో విడుత ఇండెంట్ పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం ప్రధాన కాల్వకు వస్తున్న నీటిని డీ-23 వరకు చేరుతున్నట్లు వెల్లడించారు. నీటిని వృథా చేయకుండా పంటలకు వినియోగించాలని ఆయన రైతులకు సూచించారు.

టీబీ డ్యాం నీటి నిల్వ..

కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంలో ప్రస్తుత నీటి నిల్వ 68.261 టీఎంసీలు ఉన్నది. అవుట్‌ఫ్లో 12,002 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 68.261 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టానికి గానూ ప్రస్తుతం 1622.38 అడుగులు ఉన్నట్లు టీబీ బోర్డు సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, జనవరి 16 : నేరాల నియంత్రణ గుర్తింపులో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఎస్పీ రావుల గిరి ధీర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 14వ వార్డు శంకర్‌గంజ్ కాలనీవాసుల సహకారంతో రూ.3.5లక్షలతో 16 సీసీకెమెరాలను ఏర్పాటు చేయగా గురువారం వాటిని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడం, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతోపాటు షాపులకు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను అమర్చుకోవాలని ప్రజలకు సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. కాలనీకి కొత్త వ్యక్తులు వచ్చినా తెలుస్తుందని, ఎలాంటి అలజడి జరిగినా వెంటనే పోలీసులు చేరుకొని నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా కెమెరాలను జీపీఎస్‌కు కనెక్ట్ చేయడం వల్ల జిల్లా కమాండ్ కంట్రోల్ నుంచి హైదరా బాద్ కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందన్నారు. నేరాలను నియంత్రించి శాంతిభద్రతలను కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో సీఐ కృష్ణ, ఎస్సై హరిప్రసాద్, వార్డు కౌన్సిలర్ బ్రహ్మంచారి, బులియన్ మర్చంట్ అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి వేణాచారి, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

పాన్‌గల్, జనవరి 16: మండలంలోని మల్లాయిపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి(39) గురువారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు. గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి కొంతకాలంగా హైదరా బాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. సంక్రాంతి పండుగకు గ్రామానికి వచ్చాడు. అందరూ కలిసి పండుగ వేడుకలు నిర్వహించుకొని రాత్రి భోజనం చేసిన తర్వాత ఇంట్లో వేరే గదిలో నిద్రకు ఉపక్రమించారు. ఈక్రమంలో అందరూ పడుకున్న తర్వాత ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా మృతుడు అవివాహితుడు. మృతుని తండ్రి జనార్ధన్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కాని స్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖిల్లా ఘణపురం, జనవరి 16 : మండలకేంద్రంలో శుక్రవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ కొండయ్య తెలిపారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు తదితర పనులను చేపట్టనున్నట్లు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజలు , వ్యాపారులు గమనించి సహకరించాలని సూచించారు.

అయిజ మండలంలో..

అయిజ, జనవరి 16 : మండలంలోని మేడికొండ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నరేందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, కిందకు వాలిన తీగల సరిచేసే క్రమంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి

మున్సిపాలిటీలో సమస్యలను
తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ దేవన్న

అయిజ, జనవరి 16 : పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ దేవన్న కోరారు. గురువారం పట్టణంలోని 19, 20 వార్డుల్లో పర్యటించి ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టల్లో వేసి ఆటోల్లో వేయాలన్నారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు వేయరాదని సూచించారు. ప్లాస్టిక్ కవర్ల వల్ల డ్రైనేజీల్లో మురుగు పేరుకపోయి దుర్గంధం వస్తుందన్నారు. మిషన్ భగీరథ నీటిని వృథా చేయకుండా అవసరమైన నీటిని పట్టుకుని నల్లాలను బంద్ పెట్టాలన్నారు. వీధి దీపాలను ఎప్పటికప్పుడు వెలిగేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ నీటిని సాయంత్రం వేళ కాకుండా ఉదయం వేళ్లలో సరఫరా చేయాలని కాలనీవాసులు కోరడంతో, అందుకుతగ్గట్లు 15రోజులు ఉదయం పూట నీటిని సరఫరా చేయాలని సూచించారు. తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వార్డుల్లో వీధి దీపాలు వెలిగించేందుకు వార్డుకు 20విద్యుత్ దీపాలు కొత్తగా కొనుగోలు చేయాలని విద్యుత్ సిబ్బంది చైర్మన్‌ను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

భద్రత కోసం సెఫ్టీ తాళాలు వేయాలి

పెద్దమందడి, జనవరి 16 : మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆలయాల భద్రత కోసం సెఫ్టీ తాళాలు వేయాలని ఎస్సై యుగంధర్‌రెడ్డి ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం మండలంలోని దొడగుంటపల్లిలో ఆంజనేయస్వామి ఆలయానికి సెఫ్టీ తాళాలను ఎస్సై నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడతూ ప్రతి గ్రామంలోని ఆలయాలు, ఇండ్ల భద్రత కోసం సెఫ్టీ తాళాలు వేయడం మంచిదన్నారు. గ్రామాల్లో భద్రత, తాళాలపై యువకులకు ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవి ధంగా సైబర్ నేరాలపై జగ్రత్తగా ఉండాలని, యువత మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు సుదర్శన్, అశోక్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సాయికుమార్, వినో ద్‌కుమార్‌రెడ్డి, కారో బార్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

దొడగుంటపల్లి ఆలయానికి
సెఫ్టీ తాళాలను అందజేస్తున్న ఎస్సై యుగంధర్‌రెడ్డి

వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎం నేతలు

మహాసభలను విజయవంతం చేయాలి

వనపర్తి టౌన్, జనవరి 16 : ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు జరుగనున్న సీపీఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు జబ్బార్, జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాసభల వాల్‌పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్నారన్నారు. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు అధ్య క్షత వహించగా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు కామేడ్ బృందాకరత్, పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, చెరుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు వీరయ్యలు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాల్‌రెడ్డి, రాజు, లక్ష్మి, పరమేశ్వరాచారి, కుర్మయ్య, బాలస్వామి, బీసన్న, గట్టయ్య, బాలరాజు, రాబర్ట్, సాయిలీల, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించాలి

గట్టు, జనవరి 16 : సాగుకు యోగ్యం కాని భూములను పకడ్బందీగా గుర్తించాలని తాసీల్దార్ సరితారాణి స్పష్టంచేశారు. మండల కాంప్లెక్స్ సమావేశపు హాల్‌లో రైతుభరోసాపై ఏఈవోలు, రెవెన్యూ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో అధికారులకు ఆమె దిశానిర్దేశం చేశారు. భూభారతి(ధరణి)లోని రైతుల డాటాను సేకరించి విలేజ్ మ్యాప్, గ్రామ పంచాయతీల లేఅవుట్‌లు, రెవెన్యూ, భూసేకరణ రికార్డుల డాటాతో సరి పోల్చుకుని సాగుకు యోగ్యం లేని భూములను గుర్తించాలన్నారు. రైతుభరోసా పథకంలో ఒక్క రైతుకు కూడా నష్టం చేయొద్దని స్పష్టంచేశారు. ప్రక్రియను గడువులోగా పూర్తిచేయాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని తాసీల్దార్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో హన్మంతురెడ్డి, ఆర్ఐలు రాజు, కృష్ణ, ఏఈవో తిరుమలేశ్, ఏఈ ఎటీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మూడు క్లస్టర్లుగా సర్వే ప్రారంభం

అమరచింత, జనవరి 16: ఈనెల 26వ తేదీన సీఎం ప్రవేశపెట్టనున్న నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేసేందుకు మండలంలోని వివిధ గ్రామాలను మూడు క్లస్టర్లుగా ఏర్పాటు చేసి రెవెన్యూ, వ్యవసాయశాఖల అధ్వర్యంలో సర్వే పనులను చేస్తున్నామని తాసీల్దార్ రవికుమార్, ఏవో అరవింద్ తెలిపారు. గురువారం వారు తమ కార్యాలయాల్లో వేర్వేరుగా విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసేందుకు మండలంలోని మిట్టనందిమల్ల, ఈర్లదిన్నె, అమరచింతలను మూడు క్లస్టర్లుగా ఏర్పాటు చేసి ఐదురోజుల పాటు ఇంటింటి సర్వే చేసి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తామని తెలిపారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

పాన్‌గల్, జనవరి 16 : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని ఎంపీడీవో గోపాల్‌రావు, తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో వారు పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితా ఈనెల 21నుంచి నిర్వహించి గ్రామసభల్లో ఆమోదం పొందాలని సూచించారు. గ్రామ సభల్లో వ్యవసాయ యోగ్యంకాని భూముల వివరాలను చదివి వినిపించి ఆమోదం పొందాలని సూచించారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాకు, రేషన్‌కార్డుల మంజూరు కోసం రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితాకు గ్రామసభల్లో ఆమోదం పొందాలని తెలిపారు. సమావేశంలో ఎంపీవో రఘురాములు, డిప్యూటీ తాసీల్దార్ అశోక్ నాయుడు, ఏపీవో కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న
ఎంపీడీవో గోపాల్‌రావు, తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి

గట్టులో రైతుభరోసాపై నిర్వహించిన సమావేశంలో
మాట్లాడుతున్న తాసీల్దార్ సరితారాణి

గ్రామాల్లో పర్యటించిన తాసీల్దార్

ఖిల్లాఘణపురం, జనవరి 16 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వతేదీ నుంచి అమలు చేయనున్న ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలను గుర్తించేందుకు ఈనెల 16 నుంచి 20వతేదీ వరకు అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే గురువారం తాసీల్దార్ సుగుణ మండలకేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు తదితర అంశాలపై వివిధధానాలపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులకు గ్రామాలకు వచ్చిప్పుడు సహకరించి పూర్తి వివరాలను చెప్పాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, తదితరులు ఉన్నారు.

దోర్నాలలో డ్రాపౌట్ విద్యార్థులతో
మాట్లాడుతున్న ఎస్సై విజయ్‌కుమార్

విద్యార్థుల డ్రాపౌట్‌కు తల్లిదండ్రులదే బాధ్యత

ధరూరు, జనవరి 16 : విద్యార్థులు డ్రాపౌట్ అయితే పేరెంట్స్‌దే పూర్తి బాధ్యతని బాలల సంరక్షణ అధికారి పద్మ అన్నారు. ఆపరేషన్ స్మైల్ ఎక్స్‌ఐలో భాగంగా మండలంలోని ధరూరు, దోర్నాల, సోంపురం, మన్నాపురం, పారుచర్ల గ్రామాల్లో పదో తరగతిలో డ్రాపౌట్ అయిన విద్యార్థులను కలిసి చదువు యొక్క ప్రాధాన్యతను వివరించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పిల్లలను బడి మాన్పించి, పనిలో పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై విజయ్‌కుమార్, బాలల సంరక్షణ అధికారులు పద్మ, నవీన్, లేబర్ డిపార్ట్‌మెంట్ మోహిన్ పాషా, కానిస్టేబుళ్లు రాజు, నరేశ్, మంజుల, ఎన్‌జీవో ధనలక్ష్మి, సీఆర్పీలు నర్సిం హులు, బతుకన్న పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, జనవరి 16 : చేనేత కార్మికుల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలకు దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. నేతన్నల పొదుపు నిధి, బీమా, భరోసా పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.168కోట్లు మంజూరు చేసేందుకు అనుమతించిందన్నారు. మరమగ్గ కార్మికులకు పొదుపు అలవాటును ప్రోత్సహించడం, సామాజిక భద్రత కల్పించడం కోసం చేనేత కార్మికుడి వాటా 8శాతం, ప్రభుత్వం వాటా 16 శాతం మంజూరు చేస్తుందన్నారు. 2024-25 సంవత్సరానికి గానూ నేతన్న పొదుపు నిధిలో భాగంగా రూ.115కోట్లు బడ్జెట్ కేటాయించారని పేర్కొన్నారు. నేతన్న బీమా పథకం కింద 2024-25 సంవత్సరానికి గానూ రూ.9కోట్ల బడ్జెట్ కేటాయించారని ఈ పథకంలో భాగంగా 18-58 ఏండ్ల వయస్సు వారు అర్హులని తెలిపారు.. తెలంగాణ నేతన్న భరోసా పథకంలో భాగంగా రూ.44కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగిందని, ఒక్కో చేనేత కార్మికులు పని ఆధారంగా రూ.18వేలు, అనుబంధ కార్మికుడికి రూ.6వేల చొప్పున మంజూరు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని చేనేత కార్మికులు వినియోగించుకోవాలని సూచించారు.

క్రీడలతో మానసికోల్లాసం

రేమద్దులలో మాట్లాడుతున్న నాయకుడు వెంకటేశ్

పాన్‌గల్, జనవరి16 : క్రీడలు మానసికోల్లాసం, శారీరక దారుఢ్యం కలిగిస్తాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకటేశ్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా గురువారం మండలంలోని రేమద్దులలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడారంగానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని కోరారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువత ప్రశ్నించాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, వేణుగోపాల్, లక్ష్మి, కవిత, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు